సబ్బండ వర్గాల సంక్షేమానికి సర్కారు కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

దమ్మన్నపేటలో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట(రాయపర్తి), అక్టోబర్ 24: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని ఇల్లంద, దమ్మన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర టెస్కాబ్, వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఆయన ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలన్నారు. సన్న వడ్లకు అందించే రూ. 500 బోనస్‌ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, నాయకులు ఎద్దు సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు. అనంతరం వారు జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ నాగమణితో కలిసి దమ్మన్నపేటలోని పెద్ద చెరువులో ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

పర్వతగిరి: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని చౌటపెల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు, సన్న రకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం అమ్మిన రెండు మూడు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం మరో 12 వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీవో కౌసల్యాదేవి, అడిషనల్ డీఆర్డీవో రేణుకాదేవి, తహసీల్దార్ వెంకటస్వామి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ప్రొటోకాల్ పాటించకుండా పార్టీ సమావేశంలా కాంగ్రెస్ నాయకులను స్టేజీపైకి ఆహ్వానించడంపై పలువురు విమర్శిస్తున్నారు.

రైతుల కోసం పని చేయాలి

గుజరాత్‌లో సొసైటీలు బలోపేతం

పంటల సాగు విధానంపై అవగాహన పెంచాలి

సమీక్షలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

గీసుగొండ, అక్టోబర్ 24: 'సొసైటీలు రైతుల కోసం పని చేయాలి. గుజరాత్ రాష్ట్రంలో రైతులకు రుణాలు అందించడమే కాకుండా భూసార పరీక్షల నుంచి మొదలుకొని విత్తనాలు, ఎరువులు అందిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అక్కడి సొసైటీలు పని చేస్తున్నాయి' అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊకల్ సొసైటీలో గురువారం సొసైటీ చైర్మన్ బొమ్మల రమేశ్ అధ్యక్షతన సమీక్షించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ గుజరాత్, కేరళ రాష్ట్రాల్లో సొసైటీలు ఎంతో బలోపేతంగా ఉన్నట్లు చెప్పారు. రైతులు ఐక్యంగా ఉండి సొసైటీలను కాపాడుకోవడమే కాకుండా వాటి ద్వారా లబ్ధి పొందాలన్నారు. ఊకల్ సొసైటీలో 6434 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, వారిలో రుణమాఫీకి 2739 మంది రైతులు అర్హత సాధించగా, 1518 మందికి మాఫీ వచ్చిందన్నారు. మరో 1221 మందికి రుణమాఫీ రావాల్సి ఉందన్నారు.

సొసైటీల్లో అధిక వడ్డీ రేట్లు..

సొసైటీలో వ్యవసాయ రుణాలపై 10.5 శాతం వార్షిక వడ్డీ వసూలు చేస్తున్నారని, వాణిజ్య బ్యాంకులు 7.5 శాతానికే రుణాలు ఇస్తున్నాయని, వడ్డీ రేట్లు తగ్గించేలా చూడాలని డైరెక్టర్లు ఎమ్మెల్యేను కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పంటల సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చి సేంద్రియ వ్యవసాయం వైపు దేశం అడుగులు వేస్తోందని, ఆ తరహాలో రైతులను సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. సేంద్రియ వ్యవసాయమే లాభసాటిగా ఉంటుందన్నారు. వడ్డీరేట్లు అధికంగా ఉండడంతో ఇప్పటికే 300 మంది రైతులు సొసైటీలో తమ ఖాతాలను ఉపసంహరించుకున్నట్లు సొసైటీ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని రేవూరి అధికారులకు సూచించారు. సొసైటీకి పదెకరాల భూమి ఉందని, అందులో రైతులకు ఉపయోగపడేలా గోదాములను నిర్మించుకుందామని ఎమ్మెల్యే అన్నారు. సమీక్షలో తహసీల్దార్ రియాజుద్దీన్, డీసీవో సౌజన్య, మేనేజర్ రామకృష్ణ, వైస్ చైర్మన్ మున్నంగి జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్లు చల్లా కృష్ణారెడ్డి, వీరస్వామి, రాజ్‌కుమార్, వెంకట్రాజం, భూక్యా నిమ్మ, రజిత, లక్ష్మి, పాపయ్య, రవి, సీఈవో రమేశ్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించాలి

సంగెం: సేంద్రియ ఎరువుల వాడకంపై పాలక మండలి రైతులకు అవగాహన కల్పించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం, కాపులకనపర్తి రైతు సేవా సహకార సంఘం పాలకమండలి, అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రాథమిక బాధ్యతను విస్మరించకుండా సొసైటీల పాలక మండళ్లు రైతులకు భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తిమ్మాపురంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ పంపునకు ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు నిర్ణయించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం సొసైటీ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. సమీక్షలో డీసీవో నీరజ, డీఏవో కె.అనురాధ, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, సొసైటీ చైర్మన్లు వేల్పుల కుమారస్వామియాదవ్, దొమ్మాటి సంపత్‌గౌడ్, పాలక మండలి సభ్యులు జనగాం రమేశ్, ఏవో సీహెచ్.యాకయ్య, సీఈవోలు జక్క సుభాష్, రమణాచారి పాల్గొన్నారు.

పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ పరిశీలన

సంగెంలో నిరుపయోగంగా ఉన్న ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ భవనాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే రేవూరి సందర్శించారు. వసతి గృహాన్ని పునఃప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. దామెర మండలంలోని ఓగ్లాపూర్‌లో సంగెం మండలానికి మంజూరైన ఎంజేపీ నడుస్తోందని విలేకరులు ఎమ్మెల్యేకు వివరించారు. ఇక్కడకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, నాయకులు జనగాం రమేశ్, నల్లతీగల రవి, కిశోర్ యాదవ్, మెట్టుపెల్లి రమేశ్, హరిబాబు, అచ్చ నాగరాజు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 24: కొత్తూరుకు చెందిన ఆకారపు ఉపేంద్ర, పెర్కవేడుకు చెందిన బొమ్మెర కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుల నివాసాలకు చేరుకుని వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం పెర్కవేడు పరిధిలోని గుంటూరుపల్లికి చెందిన రావిపాటి పెద్దబ్బాయిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, గారె నర్సయ్య, ఎండీ నయీం, పూస మధు, కందికట్ల స్వామి, భూక్యా భద్రూనాయక్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, తౌడిశెట్టి రామారావు, కుందూరు యాదగిరిరెడ్డి, కొమ్ము రాజు, దేదావత్ ఉపేందర్, తాటికాయల భాస్కర్, బొమ్మెర వీరస్వామి, చిన్నాల రాజబాబు, ఆకుల సమ్మయ్య, దొనగాని అశోక్, కుల్లా వెంకన్న పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి మాజీ మంత్రి దయాకర్‌రావు ఆర్థిక సాయం

బురహాన్‌పల్లికి చెందిన బాలె ఎల్లయ్య కుమార్తె రమ్య ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. నిరుపేద కుటుంబం కావడంతో రమ్య ఆర్థిక పరిస్థితిని గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నేతలు గొల్లపల్లి రమేశ్, ముంజాల రవీందర్‌గౌడ్, తాళ్లపల్లి రాజు, గోనె శ్రీనివాస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎర్రబెల్లి నాయకులతో రూ. 10 వేలు పంపించి రమ్యకు గురువారం అందించారు. వైద్య విద్యార్థిని కుటుంబ సభ్యులు దయాకర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

అన్నపై తమ్ముడి దాడి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 24: అన్నపై తమ్ముడు దాడి చేసి ఘటన ఇటుకాలపల్లిలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన బుర్ర వెంకటేశ్వర్లుగౌడ్, బుర్ర శ్యామ్‌సుందర్‌గౌడ్ అన్నదమ్ములు. వీరికి పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లుపై శ్యామ్‌సుందర్ కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లును వరంగల్‌కు తరలించారు.

గీసుగొండ: పీడీఎస్ బియ్యాన్ని చూపుతున్న సీఐ

పీడీఎస్ బియ్యం పట్టివేత

గీసుగొండ/దుగ్గొండి, అక్టోబర్ 24: విశ్వనాథపురం శివారులోని మారుతి మిల్ టెక్ రైస్‌మిల్‌లో అక్రమంగా నిల్వ చేసిన 95 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాజు తెలిపారు. నిర్వాహకుడు జూలూరి వేణు చుట్టపక్కల గ్రామాల్లోని లబ్ధిదారుల నుంచి పీడీఎస్ బియ్యం సేకరించి రైస్‌మిల్‌లో నిల్వ చేసినట్లు చెప్పారు. రూ. 2,47,000 విలువైన 95 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఆర్ఎస్సై భానుప్రకాశ్ పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండి మండలం పొనకల్‌లోని రెడ్డబోయిన కుమారస్వామి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch I issue the following notice to general public. My client intends to grant to loan to title Chidurala Rajitha. W/o. Anandam, Age: 43 years, Occ: House hold, R/o. Mulkanoor village Bheemadevarapally mandal of Karimnagar dist.(Presently now Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 3 days from the date of this notice other wise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Bheemadevarapally village the survey number 192/1, to an extent of 150.00 Square yards or 125.40 Square meters, within the boundaries
East: Plot of Vendor,
West: Plot of Vendor,
North: Road leads to Hanamakonda to Siddipeta,
South: 15 feets Road,
Is situated at Bheemadevarapally village and mandal of Karimnagar dist (Now presently Hanamakonda dist)
Date: 24-10-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

ఆవును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

సంగెం, అక్టోబర్ 24: ఆర్టీసీ బస్సు ఆవును ఢీకొన్న ఘటన మండలంలో గురువారం జరిగింది. అన్నారం గ్రామం నుంచి వరంగల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు మండలంలోని కాపులకనపర్తి వద్ద ఆవును వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఆవు కాళ్లకు తీవ్ర గాయాలై కదలలేని స్థితిలో ఉంది. బాధిత రైతు చాతాళ్ల యాదగిరి ఆవు పరిస్థితిని చూసి కన్నీరు పెట్టుకున్నాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **VENGALADASU SURESH** (New Name), previously called **VENGALADAS SURESH** (Old Name) S/o Late **LAKSHMINARAYANA** and R/o H.No. 16-1-558/A, SRR Thota, Kareemabad Road, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

LOSS OF PASSPORT

★ I, **VAKITI SUDHAKAR** S/o **VAKITI SAMMAIAH,** R/o H.No. 2-4-1421/A/2, Ashoka Colony, Hanumakonda, Hanumakonda Dist. T.G., have lost the Original **PASSPORT** bearing No. **F4150006,** while I am travelling in auto from Kazipet to Hanumakonda. If anyone is found, please inform me at the above address.
NTW-443

CHANGE OF NAME

★I, **VETURI SRIDHAR** (New Name), previously called **SREEDHAR V** (Old Name) and R/o H.No. 23-6-253/1, Hunter Road, New Shayampet, Kazipet Mandal, Hanumakonda Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నకిలీ పట్టాలపై విచారణకు కలెక్టర్ ఆదేశం

నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

నల్లబెల్లి, అక్టోబర్ 24: నకిలీ పట్టాలతో వ్యవసాయ లోన్లు పొందిన వ్యవహారంపై కలెక్టర్ స్పందించారు. ఈ నెల 23న లోన్ల మంజూరులో 'బ్యాంకు అధికారుల హస్తం ఉన్నట్లు అనుమానాలు' శీర్షికన నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ సత్యశారద స్పందించి విచారణ చేపట్టాలని డీటీడీవో సౌజన్యను ఆదేశించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సంబంధించిన డేటాను లీడ్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా జిల్లాలోని అన్ని బ్యాంకులకు పంపించినట్లు డీటీడీవో తెలిపారు.

మండలంలో కేంద్ర బృందం పర్యటన

చెన్నారావుపేట, అక్టోబర్ 24: ఎల్లాయగూడెం, లింగాపురంలో గురువారం కేంద్ర బృందం సభ్యులు పర్యటించారని ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లీపుడ్ మానిటరింగ్ అధికారి సుబ్రమణ్యారెడ్డి, జయప్రకాశ్ గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయో తెలుసుకున్నారు. ఈజీఎస్ అమలు తీరు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. వారి వెంట డీఆర్డీవో లైసెన్సింగ్ పర్సన్ సుధాకర్, ఏపీఎం ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు శ్రీలత, సుజాత, మంజుల, గ్రామైక్య సంఘం సభ్యులు ఉన్నారు.

కళాశాలల్లో ప్రయోగశాలలను మెరుగుపర్చాలి

పోచమ్మమైదాన్, అక్టోబర్ 24: ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ, ప్రాక్టికల్స్ తరగతులు, సిలబస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ సూచించారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని విజడం జూనియర్ కళాశాలను గురువారం ఆయన సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది రాజశేఖర్, కొలంబో పాల్గొన్నారు.

హమాలీలకు దేహదారుఢ్య పరీక్షలు

కాశీబుగ్గ, అక్టోబర్ 24: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో పని చేస్తున్న హమాలీలకు గురువారం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అభ్యర్థన మేరకు ఎంజీఎం సూపరింటెండెంట్ ఎనిమిది మంది వైద్యులతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కాటం రామ్‌కుమార్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మల, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, చంద్రమౌళి, ఎం వేదప్రకాశ్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్ పాల్గొన్నారు.

చిల్లర్ల కొనుగోలు కేంద్రాలపై చర్యలు

నర్సంపేట/నర్సంపేటరూరల్, అక్టోబర్ 24: చిల్లర కొనుగోలు కేంద్రాలపై చర్యలు తప్పవని, నర్సంపేట డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో చిల్లర కొనుగోళ్లు చేసే కాంటాలను తనిఖీ చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ గురువారం తెలిపారు. పట్టుబడిన ఉత్పత్తులకు మార్కెట్ ఫీజు వసూలు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరైనా లైసెన్స్ లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని చంద్రయ్యపల్లిలో చిల్లర కాంటాలపై నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామంలో కొందరు ప్రైవేటు వ్యాపారులు చిల్లర కాంటాలు పెట్టి పత్తి కొనుగోళ్లు చేస్తున్నట్లు సమాచారం అందడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి వ్యవసాయ ఉత్పత్తులను పట్టుకొని మార్కెట్ ఫీజు వేశారు.

డెంగ్యూతో సీపీఐ నాయకుడి మృతి

నర్సంపేట, అక్టోబర్ 24: డెంగ్యూతో సీపీఐ మండల సమితి సభ్యుడు, అఖిల భారత యువజన సమైక్య జిల్లా నాయకుడు మొండ్రాతి రవి గురువారం నర్సంపేటలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.విజయసారథి పార్టీ శ్రేణులతో కలిసి రవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పంజాల రమేశ్, అక్కపల్లి రమేశ్, గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, కందిక చెన్నకేశవులు, పాలక కవిత, గడ్డం నాగరాజు, బీ యాదగిరి, పిట్టల సతీశ్, వీ స్వామి, డీ అశోక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు గురుకుల విద్యార్థినులు

రాయపర్తి, అక్టోబర్ 24: వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫెడరేషన్-ఇండియా (ప్రపంచ వన్య ప్రాణి సమాఖ్య, డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా) సారథ్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న క్విజ్ పోటీలకు మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. ఎంపికైన 8వ తరగతి చదువుతున్న జీ రోహిత, 9వ తరగతికి చెందిన టీ స్వాతిని అభినందించారు.

ఆదివాసీ తోటిసేవా సంఘం నూతన కార్యవర్గం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 24: మాదన్నపేటలో గురువారం ఆదివాసీ తోటిసేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుర్రం రవి, కోశాధికారులుగా ఆకుల ప్రశాంత్, ఆకుల యాదగిరి, ప్రచార కార్యదర్శిగా ఆకుల రాజశేఖర్, గౌరవ అధ్యక్షులుగా సోమ సారయ్య, షడ్మకి గోవింద్, ముఖ్య సలహాదారుడిగా ఆకుల వీరస్వామి, కార్యవర్గ సభ్యులుగా సోమ రవి, ఆకుల వెంకటస్వామి, ఆకుల రాజేందర్, ఆకుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

బాల్య స్నేహితుల ఆర్థిక చేయూత

రాయపర్తి, అక్టోబర్ 24: కొండాపురం గ్రామానికి చెందిన కూరపాటి ప్రభాకర్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి బాల్య స్నేహితులు అండగా నిలిచారు. గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ. 30 వేలు విరాళంగా సేకరించి గురువారం బాధిత కుటుంబానికి అందించారు. అలాగే, ప్రభాకర్ సోదరుడు కృష్ణ బాల్యమిత్రులు రూ. 14 వేల నగదు అందించారు. అలాగే, మైలారం గ్రామానికి చెందిన మహ్మద్ మహమూద్‌పాషా అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్, ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి వైద్య ఖర్చుల కోసం బాధితుడికి రూ. 10 వేలు అందించారు.

దేవాదాయ శాఖ పరిధిలోకి ఆలయాలు

ఆలయ తాళం చెవిలను అప్పగిస్తున్న జగదీశ్వర్

కాశీబుగ్గ, అక్టోబర్ 24: వరంగల్ కాశీబుగ్గలోని శ్రీకాశీవిశ్వేశ్వర, రంగనాథస్వామి ఆలయాలను గురువారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ దేవాదాయ శాఖకు సంబంధించిన జీవోను చదివి వినిపించారు. అలాగే, ఆలయ కమిటీ వారు హుండీలు, ఇతర వస్తువులు, తాళం చెవిలను అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో ఈవో నెక్కంటి వెంకట్‌రావు, మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, గోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు, పాశికంటి రమేశ్, మామిడి ఈశ్వరయ్య, బండారి భాస్కర్, కూరపాటి రోజా, బొడకుంట్ల వైకుంఠం, కర్రు ఓంప్రకాశ్, ఎక్కలదేవి మాధవి, వంగరి రవి, మంచాల సృజనా శ్రీనివాస్, వంగరి సమ్మయ్య, అంబి సాంబరాజు, దాసరి రాజేశ్, పూజారి గుండేటి రజినికుమార్ పాల్గొన్నారు.

ఆలయాల స్వాధీనం సరికాదు

కాశీవిశ్వేశ్వర, రంగనాథస్వామి ఆలయాలను ఎండోమెంట్ పరిధిలోకి తీసుకురావడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకుడు సముద్రాల పరమేశ్వర్ అన్నారు. స్థానిక కార్పొరేటర్ మంత్రి సురేఖను కాదని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చెంత చేరడంతోనే కక్షతో ఆలయాలతో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇన్నేళ్ల నుంచి దేవాలయాన్ని గుర్తించని ప్రభుత్వం.. అభివృద్ధి చేసిన తర్వాత స్వాధీనం చేసుకోవడం సరికాదన్నారు.

బెటాలియన్, పీటీసీలో ఓపెన్‌హౌస్

విద్యార్థులకు ఆయుధాల పనితీరును వివరిస్తున్న కమాండెంట్ రాంప్రకాశ్

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 24: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మామునూరు నాలుగో బెటాలియన్‌లో ఓపెన్‌హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు పోలీస్‌ల విధులు, ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం బెటాలియన్ కానిస్టేబుళ్ల నుంచి ఏఆర్ ఎస్సైల క్యాడర్ వరకు 'సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపర్చడంతో నా పాత్ర' అంశంపై, ఆర్ఎస్సై నుంచి ఆర్ఐ క్యాడర్ వరకు 'సౌండ్ మైండ్ ఇన్ ఏ సౌండ్ బాడీ' అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రవి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు. అలాగే, మామునూరులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పీటీసీ ప్రిన్సిపాల్ పూజ విద్యార్థులకు ఆయుధాలపై వివరించారు.

పనితీరు మార్చుకోకుంటే చర్యలు: డీఈవో

మూత్రశాలలను పరిశీలిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్

వర్ధన్నపేట(రాయపర్తి), అక్టోబర్ 24: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని డీఈవో జ్ఞానేశ్వర్ హెచ్చరించారు. వర్ధన్నపేట మండలకేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌ను గురువారం ఆయన సందర్శించారు. రికార్డులు, రిజిస్టర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఏడుగురు ఉపాధ్యాయులు ఫేక్ లీవ్ లేటర్లు పెట్టి విధులకు డుమ్మా కొట్టినట్లు ఆయన గుర్తించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, క్రీడా మైదానం, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. నిర్వహణ సరిగా లేకపోవడంతో హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

'గీత కార్మికుల హక్కులను కాపాడాలి'

మాట్లాడుతున్న జక్కె వీరస్వామి

నెక్కొండ, అక్టోబర్ 24: ప్రభుత్వాలు గీత కార్మికుల హక్కులను కాపాడాలని మోకు దెబ్బ అధ్యక్షుడు జక్కె వీరస్వామి కోరారు. మండలకేంద్రంలో గురువారం పట్టణ అధ్యక్షుడు పలుసరం రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కులగణన పారదర్శకంగా జరగాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, కొయ్యాడి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య, ఉపాధ్యక్షుడు ఎలికట్టె శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు కల్లెపు గణేశ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కక్కెర్ల రాధిక, నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 24: పారా మెడికల్ కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ తెలిపారు. ఈ నెల 30లోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. డీఈసీజీ, డీడీఐ ఏఎల్‌వైఎస్ఐఎస్ కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

గీత కార్మికుడికి గాయాలు

దుగ్గొండి, అక్టోబర్ 24: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు గాయపడిన ఘటన మల్లంపల్లిలో జరిగింది. చంద్రయ్యపల్లికి గడ్డమీది చేరాలు గురువారం ఉదయం మల్లంపల్లి తాటి వనంలో చెట్టు ఎక్కుతుండగా మోకు జారి కిందపడ్డాడు. బాధితుడిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

కూరగాయల మార్కెట్ సందర్శన

కాశీబుగ్గ, అక్టోబర్ 24: వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌ను గురువారం కార్యదర్శి పోలెపాక నిర్మల సందర్శించారు. సూపర్‌వైజర్ మురళీయాదవ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మార్కెట్ లోనికి ద్విచక్ర వాహనాలు రాకుండా చూడాలన్నారు. అలాగే, హోల్‌సెల్ వ్యాపారులు తమ మడిగల ముందుకు వచ్చి రోడ్డుకు అడ్డంగా కూరగాయలు విక్రయించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

వ్యాపారితో మాట్లాడుతున్న నిర్మల

ఉత్సవాలకు నరేందర్‌ను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

నరకాసురవధకు నన్నపునేనికి ఆహ్వానం

గిర్మాజీపేట, అక్టోబర్ 24: ఉర్సుగుట్టలోని కుడా మైదానంలో ఈ నెల 30న నిర్వహించనున్న నరకాసురవధకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో సభ్యులు గురువారం శివనగర్‌లో నరేందర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శతపతి శ్యామలారావు, ఆవునూరి రామ్మూర్తి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, కొమురెల్లి, కే రాజు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

నర్సంపేట, అక్టోబర్ 24: జిల్లాలోని నిరుద్యోగ యువతకు నర్సంపేట ద్వారకపేట రోడ్డులోని వెటర్నరీ ఆఫీసులో ఉన్న న్యాక్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.అశోక్‌కుమార్ తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్లలోపు వారికి మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజనం, యూనిఫాం, స్టడీ మెటీరియల్, స్టేషనరీ అందిస్తామని తెలిపారు. పదో తరగతి పాసై ఉండాలని సూచించారు. వివరాలకు 9989615161 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్ల పట్టివేత

పర్వతగిరి, అక్టోబర్ 24: తురుకల సోమారం గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గురువారం పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. రోళ్లకల్, చెరువుముందు తండాకు చెందిన కొంతమంది తమ ట్రాక్టర్లలో సంగెం వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేసి, ట్రాక్టర్లను పట్టుకుని డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు.

ఎరువుల దుకాణాదారులు లైసెన్స్ పొందాలి

నల్లబెల్లి, అక్టోబర్ 24: ఎరువులు, పురుగు మందుల దుకాణాదారులు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని ఇన్‌చార్జి ఏవో శశికాంత్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల లైసెన్స్‌లు, రికార్డులు, మందులను పరిశీలించారు. నిబంధనలు పాటించని షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవీందర్

నర్సంపేటరూరల్, అక్టోబర్ 24: తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పట్టణంలోని సర్వాపురానికి చెందిన పట్టణ పద్మశాలీ సంఘం నాయకుడు కూచన రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ చేతుల మీదుగా రవీందర్ నియామక పత్రం అందుకున్నాడు.

'అంబేద్కర్ ఆలోచనలే ప్రత్యామ్నాయం'

నర్సంపేట రూరల్, అక్టోబర్ 24: మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచనా విధానమే మన దేశ ప్రజలకు సరైన ప్రత్యామ్నాయమని ఎంసీపీఐ(యూ) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. నాగుర్లపల్లిలో గురువారం ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు కేశెట్టి సదానందం, డివిజన్ నాయకులు అనుమాల రమేశ్, గుర్రం రవి, జవ్వాజి చంద్రమౌళి, కందికొండ నర్సింహస్వామి, కానుగంటి చంద్రమౌళి, కొమురయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో పంట సర్వే ప్రారంభం

గీసుగొండ, అక్టోబర్ 24: ప్రభుత్వం ఏఈవోలపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయడంతోపాటు ఫీల్డ్ సర్వేలో వచ్చే సమస్యలను పరిష్కారిస్తామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి హామీ ఇవ్వడంతో డిజిటల్ క్రాస్ సర్వేను ప్రారంభించామని ఏవో హరిప్రసాద్ తెలిపారు. గురువారం విశ్వనాథపురం, గీసుగొండ, ఎలుకుర్తి, శాయంపేట, మొగిలిచెర్ల క్లస్టర్ల పరిధిలో ఏఈవోలు డిజిటల్ సర్వేను ప్రారంభించినట్లు చెప్పారు. సర్వేలో ఏఈవోలు రజిని, కావ్య, స్మిత, అఖిల, సంతోష్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను గుర్తించేందుకు సర్వే

ఖానాపురం, అక్టోబర్ 24: నిరుద్యోగ యువతను గుర్తించేందుకు డీఆర్డీఏ ఆధ్వర్యంలో మండల సమాఖ్య బాధ్యులు ఇంటింటా సర్వే చేస్తున్నారు. గురువారం మండలకేంద్రంలో సర్వే చేపట్టారు. గ్రామాల్లో నిరుద్యోగ యువత ఎంతశాతం ఉందని సర్వే చేస్తున్నట్లు డీఆర్డీఏ ఈజీఎం ట్రైనర్ మొగిలి తెలిపారు. మహిళా సంఘం బాధ్యులు సునీత, శ్రీదేవి, భవాని, హంస, యాకూబీ, లత, లక్ష్మి పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం..

మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రైవేట్ ఏజెన్సీ బాధ్యులు సర్వే నిర్వహించారు. సబ్ మార్కెట్ యార్డులో అనేక సమస్యలు ఉండడంతో ఇటీవల నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు సందర్శించారు. యార్డులో సీసీ, గోదాముల మరమ్మతులు, బెడ్స్, లైటింగ్ పనులు చేపట్టేందుకు సర్వే చేపట్టినట్లు మార్కెట్ సిబ్బంది ప్రసాద్ తెలిపారు.